


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 178 బుధవారం 02-07-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# రేవంత్.. తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్!

## రాష్ట్ర ద్రోహుల జాబితాలో తొలి పేరు ఆయనదే.. చంద్రబాబు, రేవంత్ మధ్య చీకటి ఒప్పందం

- ప్రజాభవన్ వేదికగా బనకచర్ల ప్రాజెక్టుకు పునాది - తెలంగాణ నీటి హక్కులకు సీఎం మరణ శాసనం - 2016లో బనకచర్ల రాసిచ్చామంటూ మాపై అబద్ధాలు
- కేసీఆర్ వాటర్‌మ్యాన్.. రేవంత్ 'వాటా' మ్యాన్ - దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టు.. నీ బట్టలు విప్పుతాం- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తిన హరీశ్



**హైదరాబాద్, జూలై 2:** ప్రజాభవన్ వేదికగా చంద్రబాబు, రేవంత్‌రెడ్డి మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని మాజీ మంత్రి హరీశ్ ఆరోపించారు. అప్పుడే బనకచర్లకు పునాది పడిందన్నారు. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించడంలో భాగంగానే రేవంత్‌రెడ్డి తెలంగాణ నీటి ప్రయోజనాలకు మరణశాసనం రాసి.. ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం పాటుపడిన కేసీఆర్ వాటర్ మ్యాన్ అయితే.. రేవంత్‌రెడ్డి 'వాటా మ్యాన్' అని హరీశ్ విమర్శించారు. 'తెలంగాణ ద్రోహుల జాబితాలో మొదటి పేరు నీదే. అదృష్టం కలిసొచ్చి సీఎం అయ్యావు. ఐదేళ్లు మంచిగా పనిచెయ్యి. రాష్ట్ర ద్రోహిగా మిగలకు' అంటూ సీఎంకు హితవు పలికారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్ధాల వైరస్ అని.. ఆ వైరస్‌కు విరుగుడు బీఆర్ఎస్ అనే టీకా మాత్రమేనని చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్‌లో హరీశ్ మీడియాతో మాట్లాడారు. విభజన హామీల ముసుగులో ప్రజాభవన్ వేదికగా 2024 జులై 6న జరిగిన సమావేశంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి మధ్య చీకటి ఒప్పందం జరిగిందన్నారు. ఆ రోజే బనకచర్లకు పునాది పడిందని, రేవంత్ తన గురువు కోసం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీసమేతంగా 2024 సెప్టెంబరు 13న విజయవాడలో ఏపీ సీఎంను కలిసి, బెజవాడ బజ్జీలు తిని, బనకచర్లకు మద్దతు తెలిపి వచ్చారని చెప్పారు. ఈ క్రమంలోనే నవంబరు 15న ఏపీ గోదావరి బేసిన్ లింక్‌కు సహకరించాలంటూ చంద్రబాబు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారని పేర్కొన్నారు. ఆ వెంటనే రూ.80 వేల కోట్ల ప్రాజెక్టు కోసం ఆర్థిక సాయం అందించాలని డిసెంబరు 31న నిర్మలకు మరో లేఖ రాశారన్నారు. ఓవైపు గోదావరి నీళ్ల తరలింపునకు కుట్రలు జరుగుతుంటే తనకేం తెలియనట్లు సీఎం రేవంత్‌రెడ్డి మౌనం నటించారని ఆరోపించారు. ఏపీ చేస్తున్న కుట్రలు తమకు తెలియగానే నిలదీశామని హరీశ్ చెప్పారు.


## కొవిడ్ టీకాలు పూర్తి సురక్షితం

**ఆకస్మిక మరణాలతో వాటికి సంబంధం లేదు: కేంద్రం**



న్యూఢిల్లీ, జూలై 2: వయసుతో సంబంధం లేకుండా ఉన్నట్టుండి గుండెపోటుతో పలువురు మృత్యువాత పడుతున్న ఘటనలు ఇటీవల తరచూ జరుగుతున్నాయి. క్రికెట్ ఆడుతూ, పెళ్లి ఊరేగింపులో నృత్యం చేస్తూ, వేదికపై పాట పాడుతూ... ఇలా ఎక్కడి వాళ్లు అక్కడే కుప్పకూలిపోయి క్షణాల్లోనే ప్రాణాలు వదిలేస్తున్నారు. కరోనా తర్వాతే ఈ తరహా మరణాలు ఎక్కువ కావడంతో వారు తీసుకున్న కొవిడ్ టీకాలే దీనికి కారణమని ప్రచారం సాగుతోంది. మరోవైపు కర్ణాటకలోని హాసన్ జిల్లాలో గత 40 రోజుల్లోనే 24 మంది గుండె సంబంధిత సమస్యలతో హఠాత్తుగా మృతిచెందడంతో వ్యాక్సిన్ ప్రభావంపై ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. దేశంలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు, కొవిడ్-19 టీకాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. పలు జాతీయ వైద్య సంస్థలు నిర్వహించిన పరిశోధనల్లో సైతం ఇదే విషయం నిర్ధారణ అయిందని తెలిపింది. 'కొవిడ్ అనంతరం ప్రత్యేకించి 18 నుంచి 45 ఏళ్ల వయసున్న వారిలో ఆకస్మిక మరణాలకు గల కారణాలపై ఐసీఎంఆర్, ఎన్‌సీడీసీ పరిశోధనలు చేశాయి. కొవిడ్ టీకాకు, ఈ మరణాలకు ఎలాంటి ప్రత్యక్ష సంబంధం లేదని ఈ అధ్యయనాల్లో తేలింది. భారత్‌లోని కొవిడ్ టీకాలు సురక్షితమైనవని పరిశోధనలు ధ్రువీకరించాయి. కొవిడ్ తదనంతర ఇబ్బందులతో పాటు జన్యుపరమైన సమస్యలు, జీవనశైలి, గతంలో ఉన్న అనారోగ్యం వంటివి కూడా కార్డియాక్ అరెస్టుకు దారితీసి ఉండొచ్చని అధ్యయనాల్లో వెల్లడైంది' అని కేంద్రం వివరించింది.

## గాజాలో కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే: ట్రంప్



టెహ్రాన్/వాషింగ్టన్, జూలై 2: హమాస్ నాయకులు, క్యాడర్ లక్ష్యంగా గాజాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్.. 60 రోజుల పాటు కాల్పుల విరమణకు అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన సామాజిక మాధ్యమ సంస్థ 'ట్రూత్ సోషల్'లో ఓ పోస్టు చేశారు. "కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. అన్ని వైపుల నుంచి సంప్రదింపులు జరుపుతున్నాం. ఈ యుద్ధాన్ని ముగించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. అయితే.. కాల్పుల విరమణ ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే విషయాన్ని చెప్పలేదు. శాంతి చర్చలకు సహకరించిన ఖతార్, ఈజిప్ట్ వర్గాలను ఆయన అభినందించారు.

## ఐదేళ్లూ నేనే ముఖ్యమంత్రి

**సిద్ధరామయ్య**

**ఆయనకు మద్దతివ్వడం తప్ప మరో దారి లేదు: డీకే**



**బెంగళూరు, జూలై 2 :** నాయకత్వ మార్పుపై ఊహాగానాలు జోరందుకున్న నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. చిక్కబళ్లాపురలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని, ఈ విషయంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని స్పష్టంచేశారు. బీజేపీ నేతలు అబద్ధాలు చెప్పడంలో దిట్టలని, నిజాలు చెప్పడం వారికి తెలియదని విమర్శించారు. తన నాయకత్వంపై పార్టీలో ఎలాంటి అసంతృప్తి లేదని చెప్పారు. పార్టీ కోసం శ్రమించిన డీకే శివకుమార్‌ను గుర్తించి, ఆయనను సీఎం చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు కదా అని మీడియా ప్రశ్నించగా.. అందరూ ఎంతో కష్టపడ్డారని, తాను ఒంటరివాడిని కాదని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మరోవైపు, సిద్ధరామయ్యకు మద్దతు ఇవ్వడం తప్ప తనకు మరో మార్గం లేదని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టంచేశారు. చిక్కబళ్లాపుర జిల్లా నందిహిల్స్‌పై జరుగుతున్న క్యాబినెట్ మీటింగ్‌కు హాజరయ్యే సమయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను సిద్ధరామయ్యకు అండగా ఉండి సహకరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఓవైపు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రణదీపసింగ్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చలు కొనసాగిస్తుండగానే డీకే శివకుమార్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది.

## యూరియా కొరత తీర్చండి

**నెలవారీ కేటాయింపుల మేరకు ఇవ్వండి**

**కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల లేఖ**



**హైదరాబాద్, జులై 2**

రాష్ట్రంలో యూరియా కొరతతో రైతు లు ఇబ్బందులు పడుతున్నారని, నెలవారీ కేటాయింపుల ప్రకా రం రాష్ట్రానికి సరఫరా చేయాలని కేంద్రా న్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఇప్పటికే పలుమార్లు లేఖలు రాసిన తుమ్మల... తాజాగా బుధవారం మరోసారి కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కు లేఖలు రాశారు. వానాకాలం సీజన్ ప్రారంభమై ఇప్పటికే నెల రోజులు పూర్తయిందని, యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో కలిపి రాష్ట్రానికి 5 లక్షల టన్నుల యూరియా కేటాయించినా... కేవలం 3 లక్షల టన్నులు మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని ఈ తరుణంలో.. కిషన్‌రెడ్డి, సంజయ్ చొరవ తీసుకొని రాష్ట్రానికి యూరియా కోటాను తెప్పించాలని విజ్ఞప్తి చేశారు. జూలై నెలలో కేటాయించిన 97 వేల టన్నుల యూరియాను ఓడరేవుల నుంచి రాష్ట్రానికి సరఫరా చేయాలని కోరారు. అదేక్రమంలో రామగుండం ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నుంచి యూరియా కేటాయింపులను 30,800 టన్నుల నుంచి 60 వేల టన్నులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. గత మూడు నెలల్లో వచ్చిన లోటును భర్తీ చేయటానికి అదనపు కేటాయింపులు చేయాలని కోరారు. కాగా, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ చేయటానికి రూ.33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

## ఫార్మాసిటీ భూముల్లో కాంగ్రెస్ నేతల దోపిడీ

**రైతన్నల ఇండ్ల స్థలాలూ వదల్లేదు: కేటీఆర్**

**హైదరాబాద్, జూలై 2:**


హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో కాంగ్రెసపార్టీ నేతలు దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల్లా వాలి దోచుకుంటున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలోతొక్కిన ముఖ్యమంత్రి.. తమపార్టీ నేతలతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెసనేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దుచేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామన్న హామీ ఏమైంది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతులకు నష్టపరిహారంగా దక్కాల్సినదాన్ని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీశారు.



## రాష్ట్రంలో ఈ నెలంతా వర్షాలే !

**దేశ వ్యాప్తంగానూ అదే పరిస్థితి**

**రాష్ట్రంలో మరో 5 రోజులు వానలు:వాతావరణ శాఖ**




హైదరాబాద్, జూలై 2: రాష్ట్రంలో ఈ నెల (జూలై)లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) బుధవారం వెల్లడించింది. అలాగే దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని తెలిపింది. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉండే సూచనలున్నాయని వెల్లడించింది. అయితే, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం కూడా ఉందని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణపై నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం మహబూబాబాద్, కామారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిలాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్లు వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం సగటు వర్షపాతం 2 సెంటీమీటర్లు నమోదైనట్లు తెలిపింది. గురు, శుక్రవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని పేర్కొంది. 7 వరకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

## వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది

**క్షతగాత్రులకు మెరుగైన చికిత్స**

**13 మంది ఆచూకీ లభించాల్సి ఉంది**

**బాధితులను పరామర్శించిన మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర**



**హైదరాబాద్, జూలై 13:** సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. బుధవారం పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, వైద్యారోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి ఆమె పాశమైలారంలోని పరిశ్రమ సంఘటన ప్రాంతాన్ని సందర్శించి బాధిత బంధువులతో మాట్లాడారు. అంతకుముందు పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆస్పత్రి, ధ్రువ ఆస్పత్రి, మాదీనగూడ ప్రణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ.. ఇప్పటికే బాధితులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. మహేషకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, మంత్రులు ఘటనపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. పేలుడు ఘటనను ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని బాధ్యులను వదిలే ప్రసక్తి లేదన్నారు. మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. ఇప్పటివరకు 36 మృతదేహాలు లభ్యమయ్యాయని, 13 మంది ఆచూకీ లభించలేదన్నారు. 11 మంది మృతదేహాలను అప్పగించామని, ఎఫ్ఎసఎల్ రిపోర్ట్ వచ్చాక మిగిలిన మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తెలిపారు. మిగిలిన శిథిలాలు తొలగిస్తే మిగతా 13 మంది ఆచూకీ లభించే అవకాశం ఉందన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో శేరిలింగంపల్లి ఎమ్మెలే గాంధీ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులున్నారు. కాగా, ప్రమాదంపై విచారణకు ఆదేశించాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యానిది తప్పు అని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పత్తి రైతులకు వ్యవసాయ అధికారిని సూచనలు

**- మండలంలోని రైతులకు యూరియా పుష్కలంగా ఉంది ఎవరు ఆందోళన చెందవద్దు**

**- వ్యవసాయ అధికారిని ఏవో జి నర్మదా**





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 2**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలోని రైతులకుపత్తి కి యూరియానీ మోతాదు ప్రకారం పంటకు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి. నర్మద రైతులకు రైతు కూలీలకు అవగాహన కల్పించారు.పైర్లకు రసాయనక ఎరువులు వేసే విధానం పై రైత ులకు అవగాహన కల్పించారు పైరు వేపుగా పెరగాలనే ఉద్దేశంతో రైతులు అధికంగా యూరియా వాడ తారని కాంప్లెక్స్ ఎరువులతో యూరియా కలిపి వేస్తారని అలా చేయటం వల్ల కాంప్లెక్స్ ఎరువులలో యూరియా కలిపి ఉంటుందనీ ఈ విషయం రైతాంగం గమనించాలని చెప్పారు. మోతాదుకు మించి ఎరువులు వాడకుండా మొదటి సారి కాంప్లెక్స్ ఎరువులు ఎకరంకు 25కేజీలు మొక్క దగ్గరలో గుంట తీసి గుంటలో ఒక గుప్పెడు (తగిన మోతాదు) ఎరువులు వేసి మట్టి కప్పాలని అలా చేస్తే ఎరువులు అసలు వృధా కావని అవగాహన లేని రైతులు భూమి పైన యూరియా వేస్తూ పోతారని అలా చేయటం వల్ల వేసిన ఎరువులు సగం వృధా అవుతాయని రైతులు గమనించాలని వారికి తెలియజేశారు మెళకువలతో పంటలు పండించుకోవాలని నాణ్యమైన దిగుబడులు పొందాలని తద్వారా మంచి ఫలితాలు రైతులకి వస్తాయని అలానే రైతులు యూరియా దొరకదు అని ఏమీ ఆందోళన చెందవద్దని రైతులకు కావాల్సినంత యూరియా సొసైటీలో గాని డీలర్ల దగ్గర కానీ పుష్కలంగా లభిస్తుంది రైతులు ఎటువంటి ఆందోళన చెందకుండా పెద్ద మొత్తంలో కొని పెట్టుకుని వర్షా ప్రభావం వల్ల తడిసి ముద్దల అవుతుంది కనుక ఎవరూ కూడా ఆందోళన చెందకుండా అవసరం నిమిత్తం కొనుగోలు చేసి వడుకోగలరు అని ఏవో వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి ఎస్ ఐ మాలోత్ రమాదేవి**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 1**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జిల్లా ఐ పీ ఎస్ అధికారి రోహిత్ రాజ్ ఆదేశాల మేరకుఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు, వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్ ఐ మాలోత్ రమాదేవి సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చెయ్యాలి

**9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలి**

**జీకేఓసి, ఏరియా స్టోర్స్ నందు గేట్ మీటింగ్ - కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 02**
కొత్తగూడెం సింగరేణి,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు ల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జెకే ఓసి, ఏరియా స్టోర్స్ ల వద్ద జరిగిన గేట్ మీటింగ్లో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. వీరాస్వామి మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం నుండి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెతో కార్మిక శక్తి ఏంటో కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా



సింగరేణి సంస్థను పరిరక్షించే విధంగా జాతీయ సంఘాల జేఏసీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియాలోని అన్ని సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, జీకేఓసి పిట్ కార్యదర్శి ఎంఆర్ కే ప్రసాద్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, సాంబమర్తి, శేషగిరిరావు, సందబోయిన శ్రీనివాస్, హీరాలాల్ ,కోటి, రవి, వింజపురి వినయ్, ప్రసాద్, దండ శ్రీనివాస్, సాగర్, సురేష్, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, అవినాష్, లిఖిత్, దీక్షిత్, నాగరాజు, రాజేష్, మొయినుద్దీన్, కుసన నరేందర్, వేముల నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి బీసీ కాలనీ కబ్జా

**- ఆందోళన చేస్తున్న గ్రామస్తులు**

**- తక్షణమే ఎమ్మార్వో పట్టించుకోని హద్దులు వెయ్యాలి**



**తొలి సమయం తొర్రూరు జూలై 2**
తొర్రూరు మండలం చికటా యపాలెం గ్రామంలో సర్వే నెంబరు 4 లో గల భూమిని తండా లింగయ్య మరియు తండా రవి మరియు ముదిరాజ్ సంఘం వారు బీసీ కాలనీ కి సంబంధించిన స్థలం ఉన్నందున ఆక్రమించుకొని గొడవలు పడినారు ఒకరికొకరు కొట్టుకోగా ఇట్టి ఘర్షణలో ఇరువురికి గాయాలు కాగా స్థానిక తొర్రూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినారు ఆక్రమించుకొని చికటాయపాలెంలో ఉన్న గ్రామస్తులు ఆందోళనకు దిగారు తక్షణమే తహసిల్దారు తోరూర్ పరిశీలించి అట్టి భూమి గవర్నమెంట్ ల్యాండ్ కావున దానిని హద్దులు వేయాలని గ్రామస్తులు పేర్కొన్నారు ఇలాంటి భూమిలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని వాపోతున్నారు ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు

## హైదరాబాద్ సభకు సన్నాహక సమావేశం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి జులై 2**
దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో 3వ తేదీన జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులతో నాలుగవ తేదీన హైదరాబాదులో జరిగే సభకు సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ తెలిపాడు. ఈ సమావేశానికి పార్టీ కార్యకర్తలు అందరూ విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరాడు.

## డాక్టర్స్ డే డాక్టర్ నిర్లక్ష్యానికి పసికందు మృతి

**పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే రోజున పసికందు మృతి.**

**డాక్టర్ నిర్లక్ష్యం వహించారంటూ బంధువుల ఆరోపణ**

**ప్రైవేట్ హాస్పటల్ పై చూపించే శ్రద్ధ పేషంట్లపై చూపిస్తే బాగుండేది**

**నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయమని ప్రాధేయపడిన పట్టించుకోని ఆసుపత్రి సిబ్బంది**

**డాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంధువుల డిమాండ్**

**పాల్వంచ పోలీస్ స్టేషన్లో భర్త ఫిర్యాదు**

**ప్రభుత్వ ఆసుపత్రి డ్యూటీలో ఉంటూనే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేస్తున్న డాక్టర్**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జూలై 2**
వైద్యో నారాయణ హరి అని వైద్యుని దేవుడితో పోలుస్తూ స్మరించుకునే రోజున పాల్వంచ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ నిండు గర్భిణీ మనోవేదన పలువురిని శ్లోక సముద్రంలో ముంచింది. లక్ష్మీదేవి పల్లి మండలం తోక భాంధల గ్రామానికి చెందిన కరుణ (23) ప్రసవం కోసం వచ్చిన గర్భిణీని పలు విధాలుగా ఇబ్బందికి గురి చేస్తూ నొప్పులు వస్తున్నాయని తట్టుకోలేక ఆపరేషన్ చేయమని రెండు చేతులు జోడించి ప్రాధేయపడిన కనికరించని డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది. ఆరోగ్యంగా ఉన్న పసికందు మరికొద్ది సేపట్లో ప్రసవించవలసి ఉండగా నిర్జీవంగా ఆ బిడ్డను తల్లికి అప్పగించారు.తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని మానిటరింగ్ చేస్తూ నార్మల్ డెలివరీ చేయాలని చెప్పి డాక్టర్ అనూష ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయటికి వెళ్లారని తరువాత నిండు గర్భిణీ అయిన కరుణాకు నొప్పులు రావడంతో భరించలేక తల్లడిల్లిన స్థితిలో హడావుడి చేసి ఆపరేషన్ ధీయేటర్ కు తీసుకెళ్లి బిడ్డ చనిపోయాడు అని బంధువులకు అప్పగించి చేతులు దులుపుకున్నారు. ఆపరేషన్ కి స్ట్రక్చర్ పై తీసుకు వెళుతున్న ఆయాలు డబ్బులు డిమాండ్ చేయడం కోసమేరుపు. ఇదేమిటని బంధువులు ప్రశ్నించగా నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నించామని తప్పని పరిస్థితుల్లో ఆపరేషన్ చేశామన్నారు. కానీ పసికందు ప్రాణాలను కాపాడలేకపోయామని పలు కారణాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. కరుణ బంధువులు డాక్టర్ను నిలదీయగా సాధారణంగా ఇలాంటి సంఘటనలు జరగవని ఎక్కడో ఒకటి ఇలాంటి పరిస్థితి జరుగుతుందని సినిమాలో చెప్పిన రీతిగానే నిజజీవితంలో కూడా తెలియజేసిన డాక్టర్లు అందుకు మా బాధ్యత కాదంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పారంటూ బంధువులు ఆరోపించారు.గర్భిణీ స్త్రీ ప్రసవ నొప్పులు తట్టుకోలేక ఆపరేషన్ చేయమని ప్రాధేయపడిన డాక్టర్ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, జాగ్రత్త వహించి ఉంటే బిడ్డ చనిపోయేవాడు కాదని, డాక్టర్ నిర్లక్ష్యంతో తల్లికి కూడా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.9 నెలలు బిడ్డను మోస్తూ బిడ్డకు జన్మను ఇవ్వాలని ఎంతో ఆశతో వచ్చిన వారికి నిరాశ ఎదురయింది. నిర్జీవంగా ఉన్న శిశువును వారికి బహుమతిగా ఇచ్చారు.ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్ ఆసుపత్రికి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటువంటి సంఘటనలు మరల చోటు చేసుకోకుండా డబ్బు ఉన్నవారికి లేనివారికి ఒకే విధంగా వైద్యం చేయాలని, పసికందు మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన స్టేషన్ సిబ్బంది. బుధవారం నిర్జీవ శిశువును పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. చనిపోయిన శిశువును తీసుకొని తిరుగు ప్రయాణమైన బంధువులు. భద్రాద్రి జిల్లా అంటేనే గిరిజన జిల్లా అటువంటి జిల్లాలో గిరిజనులకు అడుగడుగున అన్యాయమే జరుగుతుంది. కలెక్టర్ భార్య ఇక్కడ డెలివరీ అయింది మనల్ని కూడా మంచిగానే చూస్తారని ఆశతో ఇక్కడికి వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురయింది. ఉన్నవారికి ఒక తీరుగా లేని వారికి ఒక తీరుగా ఇక్కడ చూస్తారు అని నిరూపించిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది. ఏది ఏమైనాపటికి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా డాక్టర్ పై హాస్పిటల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న బంధువులు స్నేహితులు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లు మాస్టర్ పడి వారి ప్రైవేట్ హాస్పటల్ కు వెళు న్నారని డ్యూటీలో ఉండి వారి ప్రైవేట్ ఆసుపత్రి పైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తారని. దాన్లో భాగంగానే చిన్నారి మృతి చెందిందని ఆరోపిస్తున్న బాధితులు.

## రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు,సవరణకు సంబంధించిన అంశాల పై చర్చ



**తొలి సమయం వరంగల్ జూలై 2**
హనుమకొండ రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణకు సంబంధించిన అంశాలపై హైదరాబాద్ లోని ఎన్నికల కార్యాలయం నుండి అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల నమోదు అధికారులకు ఆన్లైన్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వరంగల్ పశ్చిమ,పరకాల నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారులు ,(ఈఆర్వోలు) రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (తహసీల్దార్లు) పాల్గొన్నారు.నియోజకవర్గాలలో ఓటర్ల నమోదు,సవరణలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల కార్యాలయం నుండి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.

# తొర్రూరులో మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

**హాస్పిటల్ లో పనిచేసే వైద్యుల వివరాలు.రిజిస్ట్రేషన్**

**సర్టిఫికెట్ ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి - జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్.**



**తొలి సమయం తొర్రూరు/మహబూబాబాద్, జులై.02.**
బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని మెడికేర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, పనిచెయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లైతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడదని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ ఆధికారి వనాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సాక్షి స్టాఫ్ రిపోర్టర్‌పై పోలీస్‌ల ఎంక్వయిరీ షురూ

**అధికారులే చొరువ తీసుకొని చీటింగ్ కేసు నమోదు చేస్తారా!లేక కోర్ట్ ద్వారానే కేసు అవుతుందా**

**శక్తి వంచన లేకుండా పోరాటం చేస్తున్న బాధిత జర్నలిస్ట్**

**తొలి సమయం మహబూబాబాద్ జూలై 2:** మానుకోట సాక్షి దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ చీటింగ్ వ్యవహారంపై పలు కథనాలు ఒచ్చింది విదితమే. సాక్షి దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ తప్పులను అధికారులు కప్పి ఉంచవచ్చు. ప్రధాన పత్రిక గనుక ఇంప్లియెన్సీని ఉపయోగించవచ్చు, కానీ అన్యాయం జరిగిన జర్నలిస్టు మాత్రం జిల్లా కోర్టును ఆపై హైకోర్టును ఆశ్రయించారు.. మూడవ దశ కంటెమ్ట్ కూడా సిద్ధం అవుతున్న మాట వాస్తవం,జిల్లా కోర్టులో అధికారులు తప్పులను సవరిస్తామని, అర్హులైన వారి జాబితా తిరిగి తయారు చేస్తామని ఒప్పుకున్నారు, కానీ అదేమీ జరగలేదు.. అదే తీర్పును పట్టుకొని హైకోర్టుకు వెల్లిన బాధిత జర్నలిస్టుకు అన్ని అర్హతలు ఉన్నాయని. అతనికి అన్యాయం చేసి ఆయన పేరున వచ్చిన నివేషణ స్థలాన్ని సాక్షి స్టాఫ్ రిపోర్టరు స్కెచ్ పెన్ను తో రౌండ్ ఆఫ్ చేసి అక్రమంగా ప్లాటును సొంతం చేసుకున్నాడని ఆతని వ్యవహారాన్ని మందలించి, న్యాయం చేయాలని ఆర్డర్ కాపీని ఇచ్చింది ఏ ఆదేశాలు, అధికారుల ప్రమేయం లేకుండా దొంగ చాటున ప్రొసీడింగ్ ను కొట్టేసాడని దాదాపుగా తేలి పోయిందని మానుకోట జర్నలిస్టులోకం ముక్కు మీద వేలేసుకున్న సంఘటన అందరికీ తెలిసిందే.. అతనిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని. ఎస్పీకి కలెక్టర్ కు ఆర్డీవో కు ఎమ్మార్వో కు డీపీఆర్ ఓ కు ఆ జర్నలిస్టు కంప్లైంట్ చేసిన విషయం పై ఎట్టకేలకు మానుకోట టౌన్ పోలీస్ స్టేషన్ చేరింది, జిల్లా కోర్టు మరియు హైకోర్టు సమాచారాన్ని పోలీస్ లు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు.. గతంలో సిద్దిపేట నరసింహుల పేట ఖమ్మం లో కూడా నివేషణ స్థలాలు ఆ సాక్షి స్టాఫ్ రిపోర్టర్ తీసుకున్నట్లు ఆర్టీఐ ద్వారా ఆదారాలతో స్థానిక ఎమ్మార్వో కు చూపించిన మాట వాస్తవమే అయితే అతనిపై ఎంక్వయిరీ చేయకుండా తాత్సారం చేస్తూ తప్పు కున్నాడు, ఇప్పుడు ఆ ఎమ్మార్వో ట్రాన్స్ఫర్ అయ్యారు. సిద్ది పేటలో తీసుకున్న నివేషణ స్థలంను సరెండర్ చేసానని సాక్షి స్టాఫ్ రిపోర్టర్ బుకాయింపుకు తెరతీసాడని, సరెండర్ కాపీ చూపెట్టమని ఆర్ ఐ కృష్ణప్రసాద్ అడుగగా సరియైన సమాధానం చెప్పకుండా, రేపు మాపు అంటూ దాటివేతకు పాల్పడుతున్నాడని ఆర్ ఐ స్వయనా అనడం గమనార్హం.. అయితే గత ఎమ్మార్వో మాత్రం బాధిత జర్నలిస్టు కోర్టుకు పోవడమే కరెక్ట్ అనడం కూడా గమనార్హం, అయితే ఈలోపు ఆ ఎమ్మార్వో బదిలీ అయ్యారు, ప్రస్తుతం వచ్చిన కొత్త ఎమ్మార్వోకు హైకోర్టు ఆర్డర్ కాపీ గాని. సాక్షి రిపోర్టరు 4 ప్లాట్లు తీసుకున్నట్లు సమాచారం లేదు, ఇంకా నాకు ఏమి కాదు అని సంకలు గుద్దుకుంటున్న సాక్షి స్టాఫ్ రిపోర్టర్ పై జిల్లా ఎస్పీ ఆఫీసు నుండి సాక్షి రిపోర్టుపై కంప్లైంట్ తో పాటు తీసుకున్న నివేశన స్థలాల సమాచారం పై స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్లో సమగ్ర ఎంక్వయిరీ జరుగుతుందని తెలుస్తోంది పోలీసు వారు మానుకోట ఎమ్మార్వో ఆఫీసులో సుద్దపూస లాగా సమర్పించిన ఎఫీడవిట్ ను కూడా పరిగణలోకి తీసుకొని, అతని పై చీటింగ్ నమోదు చేస్తారని అన్యాయం జరిగిన బాధిత జర్నలిస్ట్ కోరుకుం టున్నాడు.. అయితే ప్రధాన పత్రిక ఇంప్లుయెన్సీ ని శక్తి వంచన లేకుండా ప్రజా ప్రతినిధులను, అధికారులను మేనేజ్ చేస్తున్నాడని, ఆరోపణలు వినపడుతున్నాయి, గత రెండు సంవత్సరాలనుండి కొనసాగుతున్న ఈ వ్యవహారం అధికారుల తో పరిష్కారం అవుతుందా!లేక కోర్ట్ పరిష్కారం అవుతుందా! వేచి చూడాలి..




వార్త
06 May 2025 - Page 13
ఎక్కడ పనిచేస్తే అక్కడ ప్లాట్


తొలి సమయం
ePaper.tholisamayam.in
Tholisamayam.in
28 May 2025 - Page 1

కిలాడి సాక్షి స్టాఫ్ రిపోర్టర్"

ధికారులు, ప్రజా ప్రతినిధులతో నగ్నంగా క్విడ్ ప్రోకో కు పాల్పడి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన జెర్నలిస్టు
ని చేసిన ప్రతి జిల్లా లో ప్లాట్, సుమారు 4ప్లాట్స్ దానికి తోడుగా అసైన్డ్ ల్యాండ్స్ చెరువు శికాల్లో డోర్ రిజిస్ట్రేషన్ లు
287 అసైన్డ్ ల్యాండ్ ను మున్సిపాలిటీ లో 1-6-258/35/2/2 అక్రమ రిజిస్ట్రేషన్,దీంతో 5వ అక్రమ ప్లాటుగా
నిర్ధారణ,ఇంకా వెలుగు లోకి రానున్న అక్రమాలు

గత కొద్దికాలంగా జర్నలిస్టుల నివేషణ స్థలాల్లో అర్హత లేనోళ్ళకు అధికారుల ప్రజా ప్రతినిధుల కనుసనల్లో 58మందికి ఇండ్ల స్థలాలు (80గజాలు) మాత్రమే ఇచ్చారు అని జిల్లా కేంద్రంలోని కొంతమంది జర్నలిస్టులు జిల్లా కోర్టు మెట్లు ఎక్కారు, ఆ తర్వాత హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే జిల్లా కోర్టు అధికారులను మందలించిన విషయం విదితమే, అయితే అర్హత ఉన్న వారిని ఉంచి అర్హత లేని వారిని తొలగించి కొత్త లిస్టును తయారు చేస్తామని ఒప్పుకున్నారు కాని రెండు సంవత్సరాలనుండి అధికారులు కోర్ట్ లో ఒప్పుకున్న మాటలు ఆచరణ పెట్టలేదు. పైగా 58మందికి చక్కగా డోర్ రిజిస్ట్రేషన్ లు ఇచ్చారు, కాలనీ కి కరెంట్ తదితర సౌకర్యాలు కల్పించారు. రెవెన్యూ అధికారి మాత్రం నాకు సంబంధం లేదు అంటూ, ఇంటి పట్టాలు ఇచ్చాను, కాని ఫిసికల్ గా ప్లాట్లు హ్యాండ్ ఓవర్ చేయలేదు అని తప్పుకున్నాడు, ద్వంద ప్రమాణాలు పాటిస్తూ రెండు నాలుకల ధోరణి అవలంబిస్తూ జర్నలిస్టులను రెండు వర్గాలుగా చేసి మానుకోట జర్నలిస్టు వ్యవస్థలో నిప్పు రాజేశారు"

# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలి - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం, మహబూబాబాద్ జులై :** బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్లను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలనీ, జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి హాలులో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు,గత సంవత్సరం ఆపరేషన్ స్మైల్- 25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్మెంటులో కలిసి పనిచేసే 25, మంది పిల్లలను రిస్కు చేయడం జరిగిందని, అందులో భాగంగా 14 మంది యజమానులపై వివిధ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు, రాజస్థాన్1, బీహార్1, ఉత్తరప్రదేశ్ 2, కర్ణాటక 1, ఆంధ్రప్రదేశ్ 1, తెలంగాణ 18 ప్రాంతాల కు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు, ఆపరేషన్ ముస్కాన్-24, కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22, మంది పిల్లలను రెస్కు చేయడం జరిగిందని, అందులో చత్తీస్గఢ్ 1, ఒడిష1, తెలంగాణ 19, లలో కలిపి వారి నివాస ప్రాంతాలకు పంపించి తల్లిదండ్రులకు అప్పగించనైనదన్నారు, డ్రాప్ అవుట్ అయిన పిల్లలకు ఒకేషనల్, తదితర కోర్సులు నిర్వహించాలని, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు,బాల కార్మిక నిర్మూలనకు తెలిపిన చట్టాలను శత్రుస్థాయిలో సంబంధిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల అధికారుల అభిప్రాయాలు తీసుకున్నారు ,అనంతరం జూలై 1- 31 వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్ -, అనే పోస్టర్ ను ఆవిష్కరించారు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఈ క్రింద చూపిన నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్1098 , 112ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని శిరీష, డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపెండ్యాల మాజీ సర్పంచ్ తోట స్రవంతి అకాల మరణం బాధాకరం

**ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తొలి సమయం వరంగల్ జూలై 2**
ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పెద్దపెండ్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి



కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాధించాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు కళాశాలలలో 100 శాతం విద్యార్థుల నమోదును పెంచాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గౌస్ హైదర్ హన్మకొండలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్స్ తో సమావేశం**



**తొలి సమయం వరంగల్ జూలై 2**
జిల్లా స్థాయిలో అన్ని పాఠశాలలు మరియు కళాశాలలలో విద్యార్థుల ప్రవేశ లక్ష్యాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గౌస్ హైదర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు .హనుమకొండలోని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాకు అనుబంధంగా ఉన్న 4 తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు ఇతర అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, (%ఎతీఱవం%) తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలలో విద్యార్థుల ప్రవేశాన్ని నిర్ధారించడానికి మరియు మైనారిటీ పాఠశాలలు మరియు కళాశాలల ప్రయోజనాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని గౌస్ హైదర్ (%ఎతీఱవం%) తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా, సూపరి ంటెండెంట్ కె. రాజు, ఉర్దూ అధికారి డాక్టర్ సయ్యద్ ఖవాజా మొహ్సినా బేగం, ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సతీష్, ఆర్ఎల్‌సి నీర్జా, ప్రిన్సిపాల్స్,సర్వర్ మోహియోద్దీన్ ఘాజీ, అలాంటి లీడర్ నయీమ్, డాక్టర్ అనీష్ అహ్మద్ సిద్ధికి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్

**తొలి సమయం వరంగల్ జూలై 2**




నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన శాయిపేట్ కు చెందిన నూక రాజేష్ పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు,పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ మట్టెవాడ పోలీసులకు గత నెల ఏప్రిల్ 7 వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49 లక్షల52 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు,పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితుడు మరో మారు నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ పోలీసులు మరో మారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో వరుస చైను స్నాచింగ్లకు పాల్పడుతున్న క్రమంలో మట్టెవాడ, సుబేదారి హన్మకొండ,కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఏడు కేసులు నమోదు అయి అరెస్టు అయినాడు. సులభంగా డబ్బులు సంపాదించవచ్చు అని నకిలీ విత్తనాలు విక్రయానికి పాలుపడుతునట్లు సీపీ వెల్లడించారు.రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పరుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని ఇదే క్రమంలో నేడు రెండవ పిడి యాక్ట్ నమోదు చేశారని అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్షా సమావేశం

**సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి (టీపీసీసీ) వైస్ ప్రెసిడెంట్**

**ఝూన్సీ రాజేందర్ రెడ్డి**

**తొలి సమయం తొర్రూరు జులై 2**



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రి పొన్నం ప్రభాకర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, బూత్ స్థాయి వరకు పార్టీ బలమైన కార్యకలాపాలు ఎలా జరపాలనే దానిపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల సమస్యలు, అభివృద్ధి చర్యలు, పార్టీ కార్యకర్తల గుంపుల సంఘటితం, కొత్త నియామకాల ప్రాముఖ్యతపై మంత్రివర్యులు సుదీర్ఘంగా మాట్లాడారు.. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన పలు నియోజకవర్గాల ముఖ్య నాయకులు, పాల్గొన్నారు. నాయకుల అభిప్రాయాలు, సూచనలు, అవసరాలను జాగ్రత్తగా పరిశీలించిన ఝూన్సీ తదుపరి కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు..

## నేడు హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి

**కొండ సురేఖ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఫిర్యాదు చేశారు.**



**తొలి సమయం వరంగల్ జూలై 2**

ఈ మేరకు వరంగల్ ఓసిటీ క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు ఆదివారం వరంగల్లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న కొండా మురలీధర్ రావు తన భార్య కొండా సురేఖ గెలుపు కొరకు 16 ఎకరాలు భూమి అమ్మి 70 కోట్లు ఖర్చు చేశానని సమావేశంలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. 2023 ఎన్నికల అఫిడవిట్లో తన పేరు మీద ఒక ఎకరం,తన భర్త కొండా మురళి పేరున 13.31 ఎకరాలు ఉన్నాయని వరంగల్ తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు ప్రస్తుత రాష్ట్ర మంత్రి కొండ సురేఖ పొందుపరిచారని, కొండా మురళి 2025జూన్ 28న ఆదివారం వరంగల్ లో జరిగిన సమావేశంలో మాట్లాడినప్పుడు ప్రస్తుతం తనకు 500 ఎకరాల భూమి ఉందని 16 ఎకరాలమ్మి రూ. 70 కోట్లు ఖర్చు చేశానని చెప్పారని, కొండా మురళి గారు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు సమర్పిస్తానని చెప్పారు.ఎన్నికల అధికారులు విచారణ చేపట్టి సురేఖ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతామన్నారు అడ్డదారిలో వరంగల్ తూర్పు నుంచి గెలిచి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కొండ సురేఖ గారు నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## నెక్కొండ మండలంలోని సాయిరెడ్డిపల్లి,రెడ్లవాడ గ్రామాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు



**తొలి సమయం వరంగల్ జూలై 2**

గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని, అంగన్వాడి కేంద్రాన్ని, ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నాణ్యతను మేస్త్రి లతో మాట్లాడి సామగ్రి ఎలా వాడుతున్నారు,నాణ్యత పరిమాణాన్ని పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మెస్త్రీలకు పలు సూచనలు ఇచ్చారు. 600 స్క్వర్ ఫీట్లలోపే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, దశలవారీగా పరిశీలిస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని ఇందిరమ్మ ఇండ్ల నోడల్ ఆఫీసర్ మరియు జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లను ఆదేశించారు.సాయిరెడ్డి పల్లిఅంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు చేశారు. ఎత్తుకు తగిన బరువు ఉండేలా పౌష్టిక ఆహారాన్ని అందించాలని,హాజరు శాతాన్ని పెంచేలా చూడాలని అంగన్వాడి టీచర్లను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఐ ఎఫ్ పీ ప్యానెల్ (ఇంటర్నెట్ ఫ్లాట్ ప్యానెల్) లో బోధన ఎలా ఉందని పిల్లల మాటల్లో తెలుసుకోని, ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా టెక్నికల్ ఈక్విప్మెంట్తో పాటు ఏఐ బోధనలు అందించడం జరుగుతున్నదని ఇట్టి విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం అనేది పిల్లల ఉజ్వాల భవిష్యత్తుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.రెడ్లవాడ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్య బోధన,ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. సాంకేతికత ద్వారా ఆంగ్ల బోధన ఎలా ఉంది అని పిల్లలతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి టీచర్ గా విద్యార్థులకు పలు అంశాలపై బోధించారు. రెడ్ల వాడలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించి మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారంగా భోజనం లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన మధ్యాహ్నం భోజనం అందించాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు.సాయి రెడ్డి పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లల విద్య బోధన, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు అనుకూలంగా లేనందున మరమ్మతులు చేయించుటకు చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ ను ఆదేశించారు.రెడ్లవాడ ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించిమందుల నిల్వ,వైద్య సిబ్బంది హాజరు,రోగులకు అందుతున్న చికిత్స గురించి స్వయంగా రోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు సరియైన చికిత్సలు అందించాలని డాక్టర్స్ ను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని సందర్శించి పిఏసీఎస్ ద్వారా రైతులకు ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి సరఫరా జరుగుచున్న యూరియా అమ్మకాలు, నిల్వలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.రైతులకు ప్రభుత్వం ద్వారా పంటలకు కావలసిన యూరియా ను, అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు యూరియా కోసం ఆందోళన చెందకూడదని, రైతులు సమయానుసారం పంట దశలను బట్టి యూరియా కొనుగోలు చేయాలని, అవసరానికి మించి యూరియా ను తీసుకెళ్ళొద్దని కలెక్టర్ సూచించారు. సహకార సంఘాలు,ఎరువుల డీలర్లు పాస్ మెషిన్ల ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు చేయాలని, యూరియా స్టాక్ నిల్వలలో వ్యత్యాసాలు లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ సందర్భనలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, హౌసింగ్ పీడీ గణపతి, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ - హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో**

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం, ఆయా శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**




**తొలి సమయం వరంగల్ జూలై 2**

హనుమకొండ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వివిధ శాఖల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సీజనల్ వ్యాధుల బారీన పడకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ విస్తృత అవగాహన కల్పించాలన్నారు. గురుకుల విద్యాయాలు, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు సందర్శించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు చికున్ గున్యా, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల బారీన పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్లలో వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని, సంబంధిత ప్లాట్ల యజమానులకు నోటీసులు ఇవ్వాల న్నారు.అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉపయోగకరంగా లేని వస్తువులు ఉన్నట్లయితే తీసేయాలన్నారు. పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని ఎంఈఓలు,మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు సీజనల్ వ్యాధులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటుగా వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయాలన్నారు.నీరు నిల్వ ఉండి లార్వా వృద్ధి చెందకుండా రోధించాలన్నారు. గ్రామపంచాయతీలలో ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు కనీసం ఒక వార్డును తనిఖీ చేసి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాసంస్థల్లో మంచినీటి వసతి, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించాలన్నారు.వంట చేసే ప్రదేశంతో పాటు వంట వడ్డించే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలన్నారు .ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతి గురువారం పరిసరాలను పరిశీలించాలని, ఏవైనా నీటి నిల్వలు ఉన్నట్లయితే తీసివేయాలన్నారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వందరోజుల ప్రణాళికను రూపొందించి 24/7 పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యల గురించి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సీజనల్ వ్యాధుల అంశం అనంతరం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, నిర్మాణ సామగ్రి రేట్లు, వన మహోత్సవం, రేషన్ కార్డులు,తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ట్రైనింగ్ గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ షాకింగ్ నిర్ణయం లోకల్‌బాడీ ఎన్నికలకు ముందే ఛేంజ్

**తొలి సమయం వరంగల్ జూలై 2**

తెలంగాణ పాలిటిక్స్ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమై రెండేళ్లు కావొస్తుంది.. రాష్ట్రంలో పదేళ్లు అధికారం చెలాయించిన గులాబీ బాస్.. మరో ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని భావించారు.కానీ.. ఎన్నికల ఫలితాలతో కేసీఆర్ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. అప్పటివరకు 100 సీట్లు గెలుస్తామని ధీమాలో ఉన్న గులాబీ పార్టీకి కాంగ్రెస్ పార్టీ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. అయితే ఎన్నికలకు ముందే కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ టికెట్లను కొత్త వారికి ఇద్దామని కేటీఆర్ మొత్తుకున్న కేసీఆర్ వినిపించుకోలేదని ప్రచారం జరిగింది. కానీ తీరా అధికారం కోల్పోయాక.. వాస్తవాన్ని ఇప్పుడు గ్రహించి.. పార్టీ ఇంచార్జ్‌లను మార్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ తరపున 39 మంది ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఇందులో పదిమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరిపోగా.. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు ఆకస్మికంగా మృతి చెందారు. ఇందులో కంటోన్మెంట్‌లో నియోజకవర్గం ఒకటి.. ఈ నియోజకవర్గంలో బైపోల్ జరిగితే.. అక్కడ అధికార పార్టీ జెండా పాతింది. తాజాగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి ఇక్కడ కూడా ఉప ఎన్నిక జరగబోతోంది. దాంతో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి 27 మంది ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇక ఓడినా నియోజకవర్గాల్లోనూ కొందరు నేతలు అధికార పార్టీలో చేరితే.. మరికొందరు నేతలు మృతి చెందారు.. ఇంకొందరు నేతలు రాజకీయంగా సైలెంట్ అయ్యారు. ఇవన్నీ గులాబీ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారినట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితులు ఇలాగే కంటిన్యూ అయితే.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అధికారం కష్టమేనన్న భావన బలపడుతోందట.. అందుకే కనీసం 30 నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థులను వెతికే పనిలో గులాబీ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది.ఇటీవల పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ కొత్తవారికి ఇంచార్జ్‌లుగా అవకాశం దక్కలేదు. అక్కడ ఇంచార్జ్ పోస్టు కోసం చాలామంది లీడర్లు పోటీ పడ్డప్పటికీ.. గులాబీ బాస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ ఇప్పుడు ఆలస్యం అమృతం విషం అన్న భావనకు కేసీఆర్‌కు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ పది నియోజకవర్గాల్లో వీలైనంత త్వరగా కొత్త నేతలకు అవకాశం ఇచ్చేందుకు పలువురు నేతల పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొందరు గులాబీ లీడర్లు జనాలను పట్టి పీడించుకున్నారనే టాక్ ఉంది. వారి అనుచరుల అవినీతి అక్రమాలు, ఎమ్మెల్యేల అహంకారం.. పార్టీ బాగా మైనస్ అయ్యిందని బాస్ భావిస్తున్నారట. ఈ సంఖ్య దాదాపు 15 నుంచి 20 వరకు ఉండొచ్చని అంటున్నారు. వీరిని కూడా తప్పక మారిస్తే.. తప్ప మరో అవకాశం లేదని లెక్కలు వేసుకుంటున్నారట. అందుకే వీళ్లకు కూడా



గుడ్‌బై చెప్పేసి కొత్త ముఖాల కోసం కేసీఆర్ వేట మొదలు పెట్టినట్టు తెలుస్తోంది.వాస్తవానికి ప్రస్తుతమున్న మాజీ ఎమ్మెల్యేలనే వచ్చే ఎన్నికల వరకు కంటిన్యూ చేద్దామని గులాబీ బాస్ భావించారట. కానీ చివరి నిమిషంలో మాత్రం వారిని మార్చేసి కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వాలని అనుకున్నారట. అయితే వచ్చే ఎన్నికలకు వరకు పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. పార్టీకి మరింత నష్టం తప్పదనే భావనకు గులాబీ బాస్ వచ్చినట్టు తెలుస్తోంది. అందుకే వారిని తప్పించి.. కొత్తవారికి అవకాశం ఇవ్వాలని లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది. మొత్తంమీద అధికారం కోల్పోతేగానీ వాస్తవంలోకి రానీ గులాబీ బాస్.. స్థానిక సంస్థల ఎన్నికల లోపు కొత్త ఇంచార్జ్‌లకు బాధ్యతలు అప్పగించి లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్టు టాక్ వినిపిస్తోంది.. చూడాలి మరి కేసీఆర్ నిర్ణయంపై గులాబీ లీడర్లు ఊరుకుంటారా..! లేక బీఆర్ఎస్‌ను వీడి అధికార పార్టీలో చేరిపోతారా అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాలి.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకూడదు



**తొలి సమయం వరంగల్ జూలై 2**

ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటికి తిరిగి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వద్దకు వెళ్లి సమయానికి బిల్లులు అందుతున్నాయా ,ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాలను లబ్ధిదారులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లకు సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు రావడం లేదని లబ్ధిదారలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు పర్యావేక్షించాలని అన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని మీకు బిల్లులు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు




**తొలి సమయం వరంగల్ జూలై 2**
మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు,ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 10 కేజీబీవీ లలో అవసరమగు డార్మటరి,యూరినల్స్ , బా(త్రూమ్స్,ఆరో ప్లాంట్స్ పనులు చేపట్టాలని ,ఖానాపూర్ దుగ్గొండి నల్లబెల్లి కేజీబీవీలలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. రాయపర్తి కేజీబీవీ లో డార్మిటరీ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. మిగిలిన కేజీబీవీ లలో కూడా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాటుచేసిన కమిటీ పేర్కొన్న విధంగా సీలింగ్ మరమ్మత్తులు, అంతర్గత మరమ్మత్తులు తదితరులు పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ఎంజీఎం పర్యవేక్షకులు కిషోర్, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి ఫ్లోరెన్స్,ఇరిగేషన్ అధికారి సునీత, ఆర్ ఎం ఓ అశ్విని మాగంటి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**తొలి సమయం వరంగల్ జూలై 2**
జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ను %శ్రీ% జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీని హరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణఅనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.పోటీ ఐదు విభాగాలలో 1వ నుండి 5వ తరగతి,6వ నుండి 8వ తరగతి,9వ నుండి 12వ తరగతి,డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు,ఇతరులు / సాధారణ పౌరులు పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు.ఈకో మిత్ర %https:/ /ecomitram. app/nspc/అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుం దనీ,ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశా లలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూలై 2**
కలెక్టరేట్లో విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ తో కలిసి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిఇఓ ఆమోదంతో గవర్నింగ్ బాడీ రిజోల్యూషన్ ప్రకారమే ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు వసూలు చేయాలన్నారు .పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,స్కూల్ డ్రెస్సులు,షూస్ లాంటివి అమ్మకాన్ని నిషేధించాలన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతోపాటు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని,బోగివిల్లా వంటి మొక్కలతో పాఠశాలల్లో ప్లాంటేషన్ చేయాలన్నారు .అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ప్రతిరోజు ఫుడ్ కమిటీచే చెక్ చేయించాలన్నారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తొలగించుటకు ఇదివరకు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఈ సంవత్సరం నుండి నిర్వహిస్తా మన్నారు. మాదకద్రవ్యాలకు విద్యా ర్థులు సేవించకుండా నిఘా ఉంచడం తోపాటు ప్రతి పాఠశాలలో మాదకద్రవ్య వ్యతిరేక క్లబ్బులను ఏర్పాటుచేసి ప్రతివారం విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగేఅనర్థాల పట్ల అవగాహన కల్పించాలన్నారు .యూనిసెఫ్ సహకారంతో నిర్వహిస్తున్న స్నేహ క్లబ్లను ప్రైవేట్ పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎన్సీఈఆర్టీ పుస్తకాలను వినియోగించి విద్యార్థులకు బోధించాల న్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి అన్ని అమలయ్యేలా పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఈఓ జ్ఞానేశ్వర్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని

## మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు జులై 2**
తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి ని వారి నివాసంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి కి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఝాన్సీ రాజేందర్ పేర్కొన్నారు. రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామి కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని అభిప్రాయపడ్డారు..ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని తెలిపారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# ప్రజలకు వివరించండి

**-స్థానిక సమరానికి సిద్ధం కండి.**

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మండ నాగరాజు పిలుపు.**



**బయ్యారం,జులై 2.**
కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని,స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు మండ నాగరాజు కాంగ్రెస్ యువ నాయకులకు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు ఎలా సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు పలికి వారిని గెలిపించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని,రూ.12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని,55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ 4వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# పాస్ పుస్తకాల కోసం రిలే నిరాహార దీక్షలు



**కేసముద్రం, జూలై 02:**
ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ మండలం లోని నారాయణపురం గ్రామ రైతులు గ్రామ బొడ్రాయి వద్ద బుధవారం రెండవ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని, పాలకులు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇవ్వడం తప్ప పనిలో మాత్రం ఫలితం లేకపోయిందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేక మా గ్రామంలోని రైతులకు ,రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పాలకులు స్పందించి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధరావత్ రవి, నరసింహారెడ్డి ,వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి, బీమా, హరి, కీమా, మల్లయ్య, లక్ష్మణస్వామి, రవీంద్ర చారి, లక్ష్మణ్ , భాషా, శ్రీను,బ్రహ్మ చారి, రాణి,శ్రీ లత, అనిత, సరోజన, రాధ,నిర్మల, వసంత,రజిత,రఘునమ్మ తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి

## జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు

# కన్నెకంటి వెంకటేశ్వరాచారి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: ప్రతినిధి:జులై 02**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ"700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని జిల్లా స్వర్ణకార సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో సంఘం నాయకులు కన్నె కంటి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ఓవైపు కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా వృత్తులు కోల్పోయి మా స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి,చోల్లేటి చంద్రశేఖర్ చారి మారోజు రాఘవాచారి శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.